4

# “లేచి, బాప్తిస్మము పొందుము” (1)

“రక్షింపబడుటకు మేమేమి చేయాలి?” అన్నట్టు గత పాఠంలోని వ్యక్తులు పరిచయం చేయబడ్డారు. ప్రతి సందర్భంలోను, జవాబులో బాప్తిస్మం అనే సమాధానం గుప్తమైయుంది. “సహోదరులారా, మేమేమి చేతుము?” అని యూదులు అడుగగా (అపొ. 2:37), పేతురు – “మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు” అని జవాబిచ్చాడు (అపొ. 2:38). “ప్రభువా, నేనేమి చేయవలెను?” అని సౌలు అడుగగా (అపొ. 22:10), అతడు పట్టణంలోనికి పంపబడ్డాడు. అక్కడ ఒక సువార్తికుడు అతని వద్దకు వచ్చి, “గనుక నీవు తడవుచేయుట ఎందుకు? లేచి ఆయన నామమును బట్టి ప్రార్థనచేసి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగివేసికొనుమని చెప్పెను” (అపొ. 22:16). “అయ్యలారా, రక్షణపొందుటకు నేనేమి చేయవలెను?” అని చెరసాల నాయకుడు అడిగిన పిమ్మట (అపొ. 16:30), అతడు విశ్వసించవలసిందిగా చెప్పబడ్డాడు (అపొ. 16:31). అతడును అతని యింటివారును దేవుని వాక్యం బోధింపబడ్డారు; అప్పుడు “వెంటనే అతడును అతని ఇంటివారందరును బాప్తిస్మము పొందారు” (అపొ. 16:33).

ఇంతవరకు, విశ్వాసము, మారుమనస్సు, ఒప్పుకోలు అనే వాటియొక్క ఆవశ్యకతను స్థాపించాము. ఈ పాఠంలో, మన ప్రారంభపు విధేయతలో, క్రీస్తులోనికి బాప్తిస్మం పొందడాన్ని కూడా చేర్చుదాం. విశ్వాసము, మారుమనస్సు, ఒప్పుకోలు అనే విషయంలో అంతటి వివాదం లేకపోయినా, బాప్తిస్మం విషయంలో మాత్రం అనంగీకారం సంవత్సరాల తరబడి వస్తునే ఉంది. ఏదియేలాగున్నా, అలాటి వివాదం క్రొత్త నిబంధన రచనలో ఉన్న కాలంలో లేదు. ప్రభువైన యేసును వెంబడింపగోరిన వారందరు ఏ ప్రశ్న లేకుండగనే బాప్తిస్మం పొందారు.

## బాప్తిస్మం: అంటే ఏమిటి?

బాప్తిస్మాన్ని మనం చర్చించకముందు, ఆ పదం యొక్క అర్థమేమో మనం గ్రహించాలి. “బాప్తిస్మం” అంటే, సంవత్సరాల క్రిందట, గ్రీకు పదాన్ని తర్జుమా చేయడానికి బదులుగా, దానిలోనుండి ఒక ఆంగ్ల పదాన్ని ఎవరో కల్పించారు.[1] గ్రీకులో “బాప్తిస్మం” అనే పదం యిలా కన్పిస్తుంది.[2]

βαπτισμος

ఈ గ్రీకు పదానికి రెండు రూపాలున్నాయి: *baptismos* (అనే పైన కన్పిస్తున్న రూపం) మరియు *baptisma* అనేవి. దీనికి క్రియా రూపము *baptizo*.[3] వీటికి “baptism”

మరియు "baptize" అనే పదాలు ఎంత సమీపంగా కన్పిస్తాయో.

"Baptize" అనే మాటకు అర్థమేమి? ఇంగ్లీషు నిఘంటువులో నీవు ఈ పదాన్ని చూచినట్టయితే, పలురకాలైన అర్థాలను నీవు నేడు కనుగొనగలవు. అయితే ఒక సంగతి మాత్రం గుర్తుంచుకోవాలి; ఏమంటే, ఇంగ్లీషు నిఘంటువులు నేడు ఉపయోగించే భావాలను తెలుపుతాయే గాని, బైబిలు అర్థాన్ని తెలుపవు. *Baptizo* అనే పదానికి గ్రీకు నిఘంటువులో భావాన్ని నీవు కనుగొనవచ్చు. దాన్ని నిఘంటువు (లెక్సికన్) అని అంటారు. Bagster's *Analytical Greek Lexicon* ను నీవు చెక్ చేసినట్లయితే, *baptizo* అనే దానికి మూలం *bapto* అనేది. ఆ పదాల కుటుంబాన్ని గూర్చి అక్కడ ఈ సమాచారమివ్వ బడుతుంది:

> *bapto*, **…** ముంచు …
> *baptizo*, **…** ముంచబడు, మునుగు …
> *baptisma*, **…** ముంచడం …
> *baptismos*, **…** మునుగునట్లు చేయు లేక ముంచడం …[4]

"Baptize" అంటే కేవలం "మునుగునట్లు చేయు" అనిన్నీ, "baptism" అంటే "ముంచడం" అనిన్నీ అర్థం. "మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము మీలో ప్రతిపాదును … ముంచడం పొందుడని" పేతురు తన శ్రోతలైన వారికి అక్షరార్థంగా చెప్పాడు. "లేచి, … ముంచడం పొంది, నీ పాపములను కడిగివేసికొనుము" అని అననీయ సౌలుకు అక్షరార్థంగా చెప్పాడు.

"బాప్తిస్మము" అనే పదం దేనిలోనికి అనే మూల వస్తువును సూచించదు. ప్రభువైన యేసు శ్రమలో (ముంచబడ్డాడు) బాప్తిస్మం పొందాడు (మార్కు 10:38, 39; లూకా 12:50). అపొస్తలులు పరిశుద్ధాత్మ శక్తియందు బాప్తిస్మం (ముంచడం) పొందారు (మత్తయి 3:11; అపొ. 1:5; 2:1–4). మనం చదివే బాప్తిస్మము నీళ్లలోనికి ముంచబడేది (అపొ. 8:36–38; 10:47, 48లో సూచింపబడినట్టు).

బాప్తిస్మము యొక్క ప్రాథమిక నిర్వచనాన్ని గుర్తుంచుకో: ముంచడం. మన పఠనాన్ని కొనసాగించడంలో ఎక్కువ తారుమారును యిది నిరోధిస్తుంది.

ఈ పాఠంలోను తరువాత పాఠంలోను, మనం మూడు ప్రశ్నలు అడుగుతాం: "ఒకడు ఎందుకు బాప్తిస్మం పొందాలి?"; "ఒకడు ఎలా బాప్తిస్మం పొందాలి?"; మరియు "ఎవడు బాప్తిస్మం పొందాలి?" "ఎందుకు?" అనే దానితో ప్రారంభించుదాం.

## (ప్రభువైన) యేసుయొక్క ఉపదేశము ఇవ్వబడింది

## (మార్కు 16)

ఘనత్వముగల ఉత్తరువును ప్రభువు తన శిష్యులకు అప్పగించినప్పుడు, ఆయన యిలా అన్నాడు,

> కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను[5] శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు, నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో యుగసమాప్తివరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను (మత్తయి 28:19, 20).

## ప్రభువు యొక్క ఏర్పాటు

ఘనత్వముగల ఉత్తరువుయొక్క మార్కు సమాచారం యిలా అంటుంది: "–మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి. నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మని వానికి శిక్ష విధింపబడును" (మార్కు 16:15, 16).[6] ప్రభువైన యేసు యింతకంటే సులభముగా చేయలేదు: మనం రక్షింపబడ కోరితే, మనం నమ్మాలి, బాప్తిస్మం పొందాలి.

పరపక్ష ద్వేషితో నేనొకసారి బాప్తిస్మం అనే అంశం కలిసి చదువుతున్నాను. బాప్తిస్మం యొక్క ఉద్దేశాన్ని సూచించే లేఖన భాగాలను మేము చూచాం. అయితే వాటిలో ఉండే స్పష్టమైన ఉపదేశాన్ని అతడు నిరాకరించాడు. చివరిగా, నేను యిలా అడిగాను: "రక్షణకు బాప్తిస్మం అవసరమని ప్రభువు కోరియున్నట్టయితే, యింతకంటె మరి స్పష్టంగా ఆయన ఎలా చెప్పియుండేవాడు?" కొంచెంసేపు ఆలోచించి అతడు యిలా అన్నాడు: "బాప్తిస్మమనేది తప్పక అవసరమైయుంటే, 'నమ్మి బాప్తిస్మం పొందినవాడు' రక్షింపబడతాడు అని ప్రభువు చెప్పియుండేవారే." అన్ని వ్యావహారిక ప్రయోజనములకు, మార్కు 16:16ను దాదాపుగా కోట్ చేసినందుకు అతడు ఆశ్చర్యపోయాడు.

మార్కు 16:16 తేటగానే ఉంది, కాని అప్పుడప్పుడు నేను ఈలాటి ఆక్షేపణను వింటూ ఉంటాను: "ఈ వచనంలో చివరి భాగము, నమ్మనివాడును బాప్తిస్మం పొందని వాడును శిక్షింపబడును అని చెప్పబడలేదు. నమ్మనివాడు మాత్రమే శిక్షింపబడునని అది తెలిపింది." ఆ వాదనకు యిదిగో నా జవాబు: ఆ వచనంలోని చివరి భాగంలో బాప్తిస్మాన్ని ప్రస్తావించడం పునరుక్తమైయ్యుండేదే.

దీనిని ఆలోచించు: 16వ వచనం తొలి భాగంలో, బాప్తిస్మానికి ముందు విశ్వాసం వచ్చింది. ప్రభువు వారికి విధేయత చూపడంలో విశ్వాసమనేది అన్నింటికి పునాదియై ఉంటుంది. ప్రభువైన యేసునందు విశ్వాసం లేకుండ ఎవడును మారుమనస్సు పొందడు లేక ఒప్పుకోడు. అలాగే, ప్రభువునందు విశ్వాసం లేకుండ, ఒకడు లేఖనానుసారంగా బాప్తిస్మం పొందలేడు. 16వ వచనం చివరి భాగం చేసినట్టు – విశ్వాసాన్ని తొలిగించితే – బాప్తిస్మంతో సహా – విశ్వాసానికి సంబంధించిన ఏ సమాధానం అయినా దానంతట అదే తొలిగించబడుతుంది. "బాప్తిస్మం పొందనివాడు" అనే మాటలు చేర్చడం అనవసరం.

ఈ భావనను ఉదహరించడానికి గాను, ఒక షెడ్ నిర్మించడానికి నేను నిన్ను పెట్టుకున్నాననుకో. "నీవు షెడ్డును నిర్మించి ఎర్ర రంగువేస్తే, రూ.20, 000/– నీకు యిస్తాను," ఆ 20, 000 రూపాయలు పొందడానికి రెండు పనులు చేయాలన్న సంగతి నీకు తెలుసు: (1) ముందు షెడ్డును నిర్మించాలి మరియు (2) దానికి ఎర్ర రంగువేయాలి. "నీవు షెడ్డు నిర్మించనట్టయితే, రూ. 20, 000/– యివ్వను" అని దానితో చేర్చాననుకో,

ఈ రెండవ ప్రతిపాదనను బట్టి షెడ్డుకు ఎర్ర రంగు వేసేది ఆటోమేటిక్‌గా తొలిగించ బడుతుందని నీకు అర్థమౌతుంది. లేనిదానికి ఎర్ర రంగు వేయడం అసాధ్యమే గదా! అలాగే, మొదట ఒకనికి ప్రభువైన యేసునందు విశ్వాసం లేకపోతే, లేఖనానుసారంగా అతడు బాప్తిస్మం పొందడం అసాధ్యం.

మార్కు 16:15, 16 యొక్క సరళత్వాన్ని మరోసారి చూడు. దేవునియొక్క సంకల్పము అంచలవారీగా యివ్వబడింది:

(1) ప్రసంగించడం (ఉపదేశించడం)
(2) విశ్వాసం
(3) బాప్తిస్మము
(4) రక్షణ

**మానవుల పునర్నిర్మాణములు**

దురదృష్టవశాత్తు, ప్రభువు యొక్క సరళత్వాన్ని మానవాళి అలా విడిచిపెట్టడంలో అరుదుగా సంతృప్తి చెందారు (2 కొరింథీ. 11:3 చదువు). గత పాఠంలో, శిశువులు ఆదాము యొక్క పాప దోషంతో కలుషితమయ్యారన్న ఉపదేశాన్ని గూర్చి చర్చించాం. ఆ దోషాన్ని కడిగివేయడానికి బాప్తిస్మం[7] అవసరమని కొందరు నిర్బంధం చేశారు. వారి సిద్ధాంతం ప్రకారం, బాప్తిస్మం పొందని ఒక శిశువు మరణించినట్టయితే, ఆ బిడ్డ పరలోకం చేరలేదట.[8] "శిశువు బాప్తిస్మాన్ని" ఆమోదించేవారు, "బాప్తిస్మం" పొందిన ఆ శిశువు ఒకానొక వయస్సుకు వచ్చిన తరువాత బోధింపబడి "సిద్ధపరచబడాలి" అని చెబుతారు.[9] ప్రభువు యొక్క క్రమాన్ని వారు ఈ విధంగా అమర్చుతారు:

(1) బాప్తిస్మము
(2) రక్షణ
(3) ఉపదేశము
(4) విశ్వాసము

వాస్తవానికి ఈ ఏర్పాటు ప్రభువు యొక్క ఏర్పాటు కాదు:

| **ప్రభువుది** | **మనుష్యులది (ఎ)** |
|---|---|
| (1) ప్రసంగించడం (ఉపదేశించడం) | 1) బాప్తిస్మము |
| (2) విశ్వాసము | (2) రక్షణ |
| (3) బాప్తిస్మము | (3) ఉపదేశము |
| (4) రక్షణ | (4) విశ్వాసము |

లోకమందలి కొన్ని భాగాలలో, మనం యింతకుముందుగనే చర్చించిన మరో సిద్ధాంతము వ్యాపకంలో ఉంది: "విశ్వాసంవలన మాత్రమే" రక్షణ అనేది. ప్రభువైన

యేసును విశ్వసించినతోడనే రక్షణ వస్తుందని ఆ బోధ అంటుంది.[10] బాప్తిస్మం పొందడం మంచిదే, అయితే అది నిజంగా ప్రాముఖ్యమయ్యింది కాదని బోధిస్తారు. వారి ఏర్పాటు ఈ క్రింది విధంగా కన్పిస్తుంది:

(1) ఉపదేశము
(2) విశ్వాసము
(3) రక్షణ
(4) బాప్తిస్మము

ప్రభువైన యేసు మార్కు 16:15, 16లో యిచ్చిన క్రమాన్ని యిది మార్చుతుంది:

| **ప్రభువుది** | **మనుష్యులది (బి)** |
|---|---|
| (1) ప్రసంగించడం (ఉపదేశం) | (1) ఉపదేశించడం |
| (2) విశ్వాసము | (2) విశ్వాసము |
| (3) బాప్తిస్మము | (3) రక్షణ |
| (4) రక్షణ | (4) బాప్తిస్మము |

## (ప్రభువైన) యేసు యొక్క ఉపదేశాలు అనుసరించబడ్డాయి (అపొ. 2)

నేడు ప్రభువు యొక్క ఏర్పాటును మార్చేవారికి భిన్నంగా, అపొ. 2 క్రీస్తు యొక్క ఏర్పాటును ఉన్నది ఉన్నట్టు అనుసరించిన మాదిరిని యిస్తుంది.

### కథారంభం

తొలిసారిగా అపొ. 2లో పేతురు సువార్త ప్రసంగాన్ని దాని సంపూర్ణతతో చేశాడు. ప్రసంగం ప్రభువైన యేసుమీద కేంద్రీకరించబడింది. ఈ ప్రసంగం యొక్క అత్యున్నత స్థితి అపొ. 2:36లో కన్పిస్తుంది: “మీరు సిలువవేసిన ఈ యేసునే దేవుడు ప్రభువు గాను క్రీస్తు గాను నియమించెను. ఇది ఇశ్రాయేలు వంశమంతయు రూఢిగా తెలిసికొనవలెనని చెప్పెను.” యూదులు ఈ మాట విని, “హృదయములో పొడవబడి–సహోదరులారా, మేమేమి చేతుమని పేతురును కడమ అపొస్తలులను” అడిగారు (అపొ. 2:37).

ఈ సమయంవరకు, ప్రభువైన యేసుచే ఏర్పరచబడిన క్రమం అపొ. 2 అనుసరించింది: (1) మొదట **ప్రసంగింపబడింది**, (2) ఇది **విశ్వాసాన్ని** పుట్టించింది. (“విశ్వాసము” అనే మాట 37వ వచనంలో కన్పించదు, కాని పేతురు యొక్క సందేశాన్ని శ్రోతలు విశ్వసించి యుండక పోయినట్లయితే, వారు “హృదయములో పొడువబడి” యుండేవారు కారు.)

తమ రక్షణ కొరకైన దేవుని సంకల్పంలో తరువాత ఏది వస్తుందో పేతురు యొక్క

శ్రోతలు తెలిసికోగోరారు. పేతురు ప్రభువు యొక్క నమూనాను అనుసరించి ఉన్నట్టయితే, అతడు వారికి ఏమి తెలియజేస్తాడు? (3) **బాప్తిస్మం** పొందండి (4) **రక్షింపబడడానికి** గాను – అని అతడు తెలుపుతాడు. అతడలా చెప్పాడో లేదో మనమే చూద్దాం:

"పేతురు – మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు ..." అని వారికి చెప్పాడు (అపొ. 2:38). ("పాపక్షమాపణ పొందడమన్నా" పాపములనుండి రక్షింపబడడం అన్నా ఒకటే.) గనుక పేతురు ప్రభువు యొక్క ఉపదేశాన్ని అనుసరించుతున్నట్టు మనం యిప్పుడు చూద్దాం:

| **ప్రభువు** | **పేతురు** |
|---|---|
| (1) ప్రసంగించడం (ఉపదేశించడం) | (1) ప్రసంగించడం |
| (2) విశ్వాసం | (2) విశ్వాసం |
| (3) బాప్తిస్మం | (3) బాప్తిస్మం |
| (4) రక్షణ | (4) రక్షణ |

**మిగిలిన కథ**

ఇప్పుడు, మిగిలిన కథతో కొనసాగుదాం: మారుమనస్సు పొంది, బాప్తిస్మం పొందమని పేతురు విశ్వాసులకు తెలియజేసిన తరువాత, ప్రభువునకు లోబడమని అతడు వారిని ప్రోత్సహించాడు. "ఈ వాగ్దానము మీకును మీ పిల్లలకును దూరస్థులందరికిని, అనగా **ప్రభువైన** మన దేవుడు తనయొద్దకు పిలిచిన వారికందరికిని చెందునని వారితో చెప్పెను" (అపొ. 2:39). "దూరస్థులందరికిని" అనేది అన్య జనులను సూచిస్తుంది. ఇది మనుష్యులందరికి దేవుని సంకల్పమైయుంది. "అనేక విధములైన మాటలతో సాక్ష్యమిచ్చి – 'మీరు మూర్ఖులగు ఈ తరమువారికి వేరై రక్షణపొందుడని వారిని హెచ్చరించెను'" (అపొ. 2:40) అని తరువాత చదువుతాం.

"అతని వాక్యము అంగీకరించినవారు బాప్తిస్మము పొందిరి" అని 41వ వచనం అంటుంది. మరియు "ఆ దినమందు ఇంచుమించు మూడువేలమంది చేర్చబడిరి" అని చెప్పబడింది. అలా బాప్తిస్మము పొంది "చేర్చబడినవారు" తమ పాపములనుండి రక్షింపబడినవారే. "మరియు ప్రభువు రక్షణ పొందుచున్న వారిని అనుదినము వారితో చేర్చుచుండెను" అని 47వ వచనం చెప్తుతోంది. "వారితో" అనేది – రక్షింపబడిన వారితో అని – మరో మాటల్లో, "రక్షింపబడిన శరీరమనే సంఘములో" అని (ఎఫెసీ. 5:23, 25). "రక్షింపబడిన సముదాయమైయున్న సంఘముతో చేర్చుచుండెనని", KJV అంటుంది.

"వారి సంఖ్యతో కూడ ప్రభువు చేర్చుచుండెను" అనే ప్రయోగాన్ని గూర్చి ఆలోచించు. "సంఘంలో చేరడం" అని జనులు మాట్లాడతారు. మానవ కల్పిత సంఘంలో నీవు చేరవచ్చు, కాని ప్రభువు సంఘంలో నీవు చేరలేవు. "చేరడం" "చేర్చబడడం" అనే దాని

మధ్యగల వ్యత్యాసం ప్రాముఖ్యమయ్యింది: ఒక సంస్థలో ఒక వ్యక్తి చేరాడంటే, అతడు జరిగించేదేదో ఒకటి ఉంటుంది. ఒక వ్యక్తి ఒక సంస్థకు చేర్చబడ్డాడంటే, అతనికి ఏదో చేయబడిందని భావం. రక్షణ ఎవడును సంపాదించుకో కలిగింది కాదు గనుక, రక్షింపబడిన జనుల కూటమిలో ఎవడును చేరలేడు. తన కృప కనికరములను బట్టి రక్షించే ప్రభువుచే ఒక సభ్యుడు ప్రభువు యొక్క సంఘంలోనికి చేర్చబడవలసియుంటాడు!

మత శాఖలు దాదాపు అన్నింటిలో, రక్షింపబడడం, సంఘ సభ్యుడు అవ్వడం అనేది రెండు వేరైన కార్యములుగా తలంచుతాయి. ప్రభువు సంఘం విషయంలో అది సత్యం కాదు. ఒక వ్యక్తిని ఏది రక్షిస్తుందో అదే అతని సంఘ సభ్యునిగా చేస్తుంది; ఏది సంఘ సభ్యునిగా చేస్తుందో అదే అతని రక్షిస్తుంది. రక్షింపబడిన ప్రతి వానిని ప్రభువు తన సంఘంతో చేర్చుతాడు.

ఆలోచనలో ఉన్న ప్రశ్నకు ("ఎందుకు బాప్తిస్మం పొందాలి?") తిరిగివచ్చి, అపొ. 2:38, 41, 47లను పునరాలోచన చేయడానికి ఒక క్షణం తీసికో. రక్షింపబడగోరిన వాడు కొన్ని సవాళ్లను ఎదుర్కొంటాడు: గతం యొక్క సవాలు ఉంది: గత పాప దోషంనుండి అతడు ఎలా విముక్తి పొందుతాడు? ప్రస్తుతపు సవాలుంది: అనుదినము జీవించడానికి తాను బలాన్ని ఎక్కడ కనుగొనగలడు? భవిష్యత్తును గూర్చిన సవాలుంది: మరణ పర్యంతము నమ్మకంగా జీవించడానికి గాను తాను ఎక్కడ ఆధారాన్ని కనుగొంటాడు? ఈ సవాలును ఎదుర్కొనడానికి గాను, బాప్తిస్మపు సమయంలో అవసరమైన ఆధారాలను దేవుడు వానికి ప్రసాదిస్తాడు:

- **గతము యొక్క సవాలు:** బాప్తిస్మం పొందినవాడు (తన) పాపక్షమాపణ పొందుతాడు. దోషము యొక్క భారము తొలిగింపబడడం ఎంత ఆశ్చర్యకరమైన సంగతి!
- **ప్రస్తుతపు సవాలు:** అనుదిన జీవితంలో సహాయపడడానికి గాను దేవుని ఆత్మను అతడు పొందుతాడు. బాప్తిస్మం పొందిన ప్రతివానికి పరిశుద్ధాత్మ వరముగా ప్రసాదించబడుతుంది. బాప్తిస్మపు సమయంలో ఈ వరాన్ని పొందుతాడు. బాప్తిస్మం పొందినవాడు అద్భుతాలు జరిగించేలా ఈ వరము అతని బలపరచదు కాని క్రైస్తవ జీవితాన్ని జీవించడానికి అవసరమైన శక్తి అతనికి యివ్వబడుతుంది (రోమా 8, ప్రత్యేకించి 13, 26 వచనాలు చూడు).[11]
- **భవిష్యత్తు యొక్క సవాలు:** సంఘమనే ప్రభువు యొక్క "ఆధారపు గుంపు"లో అతడు నిత్య భాగమైపోతాడు. అతడు బాప్తిస్మం పొందిన తరువాత తన మీద అతడు ఆధారపడి ఉండడు. తన్ను ప్రేమించి తనకు సహాయపడే సహోదరి, సహోదరులు తనకున్నారు.

బాప్తిస్మం పొందగోరడానికి కారణంగా, ఈ ఆశీర్వాదములలో ఏ ఒకటైనా సరిపోతుంది, కాని వీటన్నిటిని ప్రభువే ప్రసాదిస్తాడు!

## ముగింపు

మన తరువాత పాఠంలో, "బాప్తిస్మం ఎందుకు పొందాలి?" అనే ప్రశ్నను ముగించి, "ఎలాగు?" "ఎవరు?" అనే వాటిని చర్చించుకుందాం. ప్రస్తుతానికి, లేఖనానుసారంగా బాప్తిస్మం పొందినవారిమీద దేవుడు ఎలాటి దీవెనలను కుమ్మరిస్తాడో ఆలోచించు. నీవు ఈ దీవెనలను పొందగోరుతున్నావా?

---

సూచనలు

[1]గ్రీకు పదంయొక్క తాకిడినుండి తప్పించుకొనడానికి యిది జరిగియుండవచ్చు: గ్రీకు పదానికి అర్థం "ముంచడమని" అయితే తర్జుమా చేసేవారు చిలకరింపును ఆచరిస్తున్నారు. [2]మన పఠనంలో నేను కొన్ని చిన్న గ్రీకు పాఠాలను అందిస్తాను. అది బాధాకరంగా ఉండదని నిరీక్షిస్తాను. [3]"Bap-tid-zo" అని ఉచ్చరింపబడింది. [4]*The Analytical Greek Lexicon* (London: Samuel Bagster & Sons, 1971), 65. [5]సమస్త జనులకు "ఉపదేశించు"మని తెలుగులో ఉంది. "శిష్యుడు" అంటే "నేర్చుకునేవాడు" ఉపదేశించడంవలన ఒకని శిష్యునిగా చేయవచ్చు. [6]NASBనుండి నేను ఎలాగు యిచ్చానో, మార్కు 16:15, 16ను ఎక్కువమంది తర్జుమాదారులు అలాగే యిచ్చారు. కొందరు దీన్ని బ్రాకెట్స్‌లో పెడతారు, ఒకరు యిద్దరు మార్జిన్ నోట్‌లో ఉంచుతారు. ... ఏదియేమైనా; మార్కు 16:15, 16లో తనకు ఆరోపింపబడినవి ప్రభువే పలికినట్టు ఎక్కువమంది పండితులు ఏకీభవిస్తారు. [7]దీన్ని బోధించే అనేకులు నిజంగా శిశువులకు బాప్తిస్మమియ్యరు. వారిని ముంచడానికి బదులు చిలకరిస్తారు లేక నీళ్లు మీద పోస్తారు, అయితే వారు దాన్ని బాప్తిస్మమని పిలుస్తారు. [8]ఇది తత్తరపుట్టించే ఆలోచన అయ్యున్నందున, బాప్తిస్మం పొందకుండపోయిన శిశువులకు నరకమంత చెడ్డ కాని ఒక క్రొత్త స్థలాన్ని వారు కనిపెట్టారు. లేఖనాలకు సంపూర్ణంగా పరాయియైనదై "Limbo" అని వారిచే పిలువబడుతుంది. [9]"కన్‌ఫర్‌మేషన్" అనేది లేఖనానుసారము కాని కర్మకాండ. లేఖన సంబంధం కాని సిద్ధాంతాలు, ఆచరణలు కోకొల్లలుగా ఉన్నాయి. [10]"పాపియొక్క ప్రార్థన" అని పిలువబడేది మళ్లీ మళ్లీ చేయవలసిందిగా చెప్పింది ఎవరో. అలాటిది ఏదీ బైబిల్లో కన్పించదు.

[11]దేవుడు మనకు సహాయపడే రీతిని పరిశుద్ధాత్మ మనకు సహాయపడతాడు అని చెప్పడం.

### దేవునితో సరిచేయబడడం

క్రొత్త నిబంధనలో, మార్గం తప్పిన క్రైస్తవులు ప్రార్థించవలసిందిగా చెప్పబడ్డారు (అపొ. 8:22). దూరస్థులైన పాపులు (ప్రభువుతో ఎన్నడు నిబంధన బాంధవ్యం లేనివారు [ఎఫెసీ. 2:12, 19] – అంటే, క్రైస్త వేతరులు) క్షమాపణకొరకు ప్రార్థించుడని ఎన్నడు చెప్పబడలేదు. అయితే, దూరస్థులైన పాపులు పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మం పొందుడని చెప్పబడ్డారు (అపొ. 2:38). "పాపి ప్రార్థన" అనేది లేఖనాల్లో కన్పించదు.